


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

శనివారం | 13 | జూన్ | 2026 | పేజీలు 13 | www.manamepaper.com


# రేవంత్‌రెడ్డి హిట్లర్ పాలన అంతం
# అవడం తథ్యం

**ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయం**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు**

**జమ్మికుంటలో గులాబీ శ్రేణుల మహాసంగ్రామ సభలా మారిన సభ్యత్వ నమోదు అవగాహన సమావేశం**

2





**జమ్మికుంట, జూన్ 12 (మనం న్యూస్)**

రేవంత్‌రెడ్డి హిట్లర్ పాలన అంతం అవడం తథ్యమని, ఇంకో రెండేళ్లలో ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, సర్ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశం విజయవంతమైంది. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో సభా ప్రాంగణం గులాబీమయంగా మారింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాకేష్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ తదితరులు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... కార్యకర్తలు ఎవరూ నిరుత్సాహపడవద్దని, బీఆర్ఎస్ కార్యకర్తల కష్టాన్ని, త్యాగాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని అన్నారు. ఇంకో రెండేళ్లలో ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఎవరి సద్ది వారిదే



2లో..

ఎంపీ అయ్యాక సమాజసేవకే ప్రాధాన్యత

సద్ది తెచ్చుకుని బువ్వ తింటూ

టిఫిన్ బైఠక్ లో రేకొండ స్కూల్ క్లీన్ పై చర్చ

రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

## ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి



వివరాలు 2లో..



ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా

## ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి

గోదావరిఖని, జూన్ 12 (మనం న్యూస్): రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో అర్మడ్ సిబ్బందికి వారాంత పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు కమాండర్‌గా అడ్మిన్ ఆర్ఐ శేఖర్ వ్యవహరించారు. పరేడ్‌కు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించి సిబ్బంది ప్రదర్శనను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... పోలీస్ ఉద్యోగంలో ఆరోగ్యం, శారీరక సామర్థ్యమే ప్రధాన బలమని పేర్కొన్నారు. ఫిట్‌గా ఉంటేనే ఏ బాధ్యతనైనా సమర్థవంతంగా నిర్వర్తించగలమని, అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పోలీసుల కోసం త్వరలో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది పరేడ్‌లో పాల్గొనడాన్ని అభినందించి, పోలీస్ యూనిఫాంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, బాధ్యతలు, అవకాశాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో మహిళా పోలీసుల కోసం ప్రత్యేక ప్లాటూన్లు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. నిత్య విధులతో పాటు ఎన్నికల విధుల్లోనూ కష్టపడి పనిచేసిన సిబ్బందిని అభినందించారు. పరేడ్ లో సుమారు 100 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ పరేడ్‌లో ఆర్ఐలు దామోదర్,శేఖర్, మల్లేష్, రమేష్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, వెంకట్, శివ, పోచలింగం, అర్మడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ఆచరించాలి

**-అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య**

నెన్నెల, జూన్ 12 (మనం న్యూస్): వ్యవసాయ రంగంలో పెరుగుతున్న సాగు వ్యయాలను తగ్గించి, భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించేందుకు ప్రకృతి వ్యవసాయమే ఉత్తమ మార్గమని అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య అన్నారు. నెన్నెల మండలంలోని నందులపల్లి గ్రామంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత క్షీణిస్తోందని, రైతులు క్రమంగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటునందుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ, రైతులు పంటల అవశేషాలను వృథా చేయకుండా కంపోస్టు ఎరువుల తయారీలో వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల వాడకం, పంట మార్పిడి విధానం, సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ విధానాలను అనుసరించడం వల్ల సాగు ఖర్చులు తగ్గి, నాణ్యమైన దిగుబడులతో పాటు రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని వివరించారు.అలాగే పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పామ్ ఆధారిత అంతర పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ చేపట్టడం ద్వారా రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని సూచించారు. సదస్సులో మండల వ్యవసాయ అధికారి పుష్పాల సృజన , ఎంపీడీఓ అబ్దుల్ హై,వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) తిరుపతి , కృషి సఖీలు, గ్రామ సర్పంచ్ కామెర వనిత శంకర్ , ఉప సర్పంచ్ గజేందర్ సింగ్ , ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




# రేవంత్ రెడ్డి హిట్లర్ పాలన అంతం అవడం తథ్యం

మొదటి పేజీ తరువాయి

అధికారంలో ఉన్నప్పుడు ఆగిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించి తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామన్నారు. మనం కోల్పోయిన అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని మరోసారి సాధించుకుందామని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి హిట్లర్ పాలన అంతం అవడం ఖాయమని కార్యకర్తలతో అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. తెలంగాణ సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి అడుగులోనూ బీఆర్ఎస్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్ అని, సంక్షేమం--అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేసిన పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో గులాబీ జెండా మరింత బలంగా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టకాలంలోనూ అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యకర్తల కష్టమే పార్టీ బలం అని, వారి త్యాగాలు ఎప్పటికీ వృథా కావని అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, సీడ్ వరి, సాధారణ వరి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని, మక్క కొనుగోళ్లు, యూరియా సరఫరా, సాగునీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. దళితబంధు పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన ఆయన, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనసాగించకుండా ప్రజలను నిరాశపరచడం బాధాకరమన్నారు. హుజురాబాద్ డంపింగ్ యార్డ్ అంశంపై ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ప్రశ్నించడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ వెనుకాడదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో, హరీశ్ రావు ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల భవనాలకు శంకుస్థాపనలు చేసి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశామని గుర్తుచేశారు. తెలంగాణలో సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమం బీఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో గులాబీ జెండా మరింత బలంగా ఎగిరేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం... తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ నాయకత్వమే ప్రత్యామ్నాయం అని ప్రజలు నమ్ముతున్నారని పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎవరి సద్ది వారిదే



**చిగురుమామిడి: జూన్ 12 (మనం న్యూస్) :** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు."స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి పాఠశాల ఆవరణలో "టిఫిన్ బైఠక్"నిర్వహించారు.అక్కడికి వచ్చిన గ్రామస్తులు,కార్యకర్తలంతా తమ వెంట ఎవరి సద్ది వారిది,తెచ్చుకుని రాగా బండి సంజయ్ సైతం స్వయంగా ఇంటి నుండి తెచ్చుకున్న టిఫిన్ క్యారియన్ ఓపెన్ చేసి వారితో కలిసి అల్పాహారం తిన్నారు.ఈ సందర్భంగా రేకొండ స్కూల్ తరగతులను శుభ్రం చేసే అంశంపై చర్చించారు.పేదల చదువుల నిలయమైన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూ శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని,అందులో భాగంగా మోదీ పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరారు.ఈనెల 16న ప్రతి గ్రామంలో పిల్లలంతా బడిలో చేరాలంటూ... ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఎంపీ అయ్యాక తాను సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడించారు.ఈ సందర్భంగా స్కూల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు డైనింగ్ సౌకర్యం లేదని,పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల సమస్య ఉందని ఈ సందర్భంగా టీచర్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల డైనింగ్ కోసం రూ.5లక్షల సాయం చేస్తానని హామీ ఇచ్చారు.అట్లాగే ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి, కుల సంఘాల భవన నిర్మాణానికి రూ.20లక్షల సాయం చేస్తానని తెలిపారు.తొలి విడతగా రూ.10లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం స్కూల్ లోని తరగతి గదులతోపాటు డైనింగ్ హాలును కూడా సందర్శించారు.స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు.టెన్త్ అత్యధిక మార్కులు సాధించిన రేకొండ స్కూల్ విద్యార్థులను అభినందించడంతోపాటు వారితో కలిసి ఫోటో దిగారు.ఈసారి కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటించారు.మోదీ పాలనా విజయాల బుక్ లెట్లను ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కు అందించారు.మోదీ 12ఏళ్ల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు టిఫిన్ బైఠక్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,శక్తి కేంద్రం ఇంచార్జ్ గందె చిరంజీవి,గునుకుల పల్లె సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి,ఉపసర్పంచ్ బిల్లా సంతోష్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్,నాయకులు పడాల శ్రీనివాస్ గౌడ్,అచ్చ రవీందర్,భీమర లక్ష్మణ్,చెంచాల నాగరాజు సౌజన్య,కారంపురి తార వెంకటేశ్వర్లు,కాసాని సతీష్ యాదవ్,దుద్దేల నరేష్,గొపగాని శ్రీనివాస్,కలువల సంపత్ రెడ్డి,ముంజ వెంకన్న,పెండ్యాల రాజేందర్,అప్పల శ్రీనివాస్,ఎరుకొండ తిరుపతి, శ్రీమంతుల వెంకటస్వామి,నీల భూమయ్య,చాడ అనిల్ రెడ్డి,అరిగెల రాజేందర్,గంగ్రెడ్డి అనిల్,అరిగెల రాజయ్య,విలాసాగరం వినోద్,నక్క కేశవ్,కట్కోజుల ప్రశాంత్,దాసరి సాగర్ రెడ్డి,గంగ్రతి రామయ్య,కాసాని సతీష్ యాదవ్,తిప్పారపు శ్రీనివాస్,కయ్యం రజనీకాంత్,సిద్దెంకి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# వీర్లపల్లిని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, జూన్ 12 (మనం న్యూస్): వీర్లపల్లిని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామని రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 21వ డివిజన్ లో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమీషనర్ జె అరుణ శ్రీతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వీర్లపల్లిని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. సింగరేణి గనుల ఏర్పాటు, ఎన్టిపిసి రైల్వే లైన్ నిర్మాణం, ఆర్ఎఫ్‌సిఎల్ పునరుద్ధరణ సమయంలో సరైన ప్యాకేజీ ఇవ్వకపోవడంతో వీర్లపల్లికి అన్యాయం జరగిందని, తాను ప్రయత్నం చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ సహకారం లేక వీర్లపల్లి గ్రామానికి ఆర్ ఆండ్ ఆర్ ప్యాకేజీ అమలుకావడం లేదని, వీర్లపల్లి గ్రామస్తులకు ఇతర ప్రాంతంలో స్థలాలు, ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, అన్ని మౌలిక సదుపాయాలు కల్పిశీచనున్నామని అన్నారు. వీర్లపల్లి, ఎల్కలపల్లి గేట్, లక్ష్మీపురం, చైతన్య పురి కాలనీ తదితర ప్రాంతాలన్నీ దత్తత తీసుకొని సిఎస్ఆర్ కింద పూర్తిగా అభివృద్ధి చేయాలని సంబందిత కంపనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే గ్రామంలో స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి ఇందిరా మహిళా శక్తి యూనిట్లు ఏర్పాటు చేసుకొని సంఘానికి రూ.30 లక్షల నుండి రూ.3 కోట్ల వరకు రుణం ఇప్పించి స్వయం ఉపాధి పొందడానికి మెప్మా ద్వారా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం స్వశక్తి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ, వివిధ విభాగాల అధికారులు, మెప్మా ఆర్పీలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యం



గోదావరిఖని, జూన్ 12 (మనం న్యూస్): పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ వీర్లపల్లిలో రామగుండం మేయర్, కమీషనర్ లతో కలిసి పర్యటించారు. కాలనీలలో పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వ్యవస్థలు, పార్కులు, విద్యుత్ సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పరేటర్లు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



ఇల్లందకుంట, జూన్ 12 (మనం న్యూస్): ఇల్లందకుంట మండల కేంద్రంలో శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపిమండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశానుసారం శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు సంపెల్లి సంపత్ రావ్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ... పాఠశాలల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించడం సమాజం యొక్క బాధ్యత అని అన్నారు. స్థానిక ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి, పాఠశాలల పరిశుభ్రత మరియు అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. సమాజంలోని ప్రతి వ్యక్తి పాఠశాలల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే భావితరాలకు మెరుగైన విద్యా వాతావరణం అందించగలమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్, కంకణాల సురేందర్ రెడ్డి, తాళ్ల లావణ్య, సామ కర్ణాకర్ రెడ్డి, చింతల ఐలయ్య, అసాల సుధాకర్, మురహరి గోపాల్, రావుల విజయ్ బాబు, మట్ట పవన్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, చదువు సాయిరెడ్డి, జంగం సమ్మయ్య, ఇంగ్లే రమేష్, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, కమ్మగోని అజయ్, చెవుల దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకంలో వేగం పెంచాలి



కాసిపేట, జూన్ 12(మనంన్యూస్) కాసిపేట మండలం రొట్టెపల్లి పంచాయతి లోని మారుమూల గిరిజన గూడెం కొత్త తిరుమలాపూర్ గ్రామాన్ని శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ సందర్శించారు. గూడానికి మంజూరైనా పదకొండు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల పురోగతి పనుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, గూడానికి మంజూరైనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. గ్రామంలోని పరిస్థితులు, అవసరాలను ఆదివాసీ లను అడిగి తెలుసుకున్నారు. గూడెం లో ఒకటే చేతి పంపు ఉందని, మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిచి పోయిన సందర్భంలో తాగు నీటి సమస్య ఏర్పడుతున్నదని, మరొక నూతన హండ్ బోర్ మంజూరు కావాలని గిరిజనులు, సబ్ కల్యక్టర్ కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ ను స్థానికులు శాలువా తో సన్మాణించారు. స్థానిక సర్పంచ్ ఆత్రం కళావతి, తాసీల్దార్ సునీల్ పాండే, పంచాయతి కార్యదర్శి ప్రసాద్, గూడెం పాటేల్ టెకం శ్రీనివాస్, ఆదివాసీ లు పాల్గొన్నారు.


# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: జడ్జి యోగి జానకి




వెల్గటూర్, జూన్ 12 (మనం న్యూస్): చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తెరగాలని ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జ యోగి జానకి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ బాల కార్మిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త పేట గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జ్ జానకి, ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ లు ముఖ్యఅతిథిలు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని శ్రమ దోపిడీకి గురవుతున్న బాల్యాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,14 సంవత్సరాల లోపు బాల బాలికలకు నిర్బంధ విద్య అందించాలని, బాల కార్మికులు లేని సమాజం నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం,పౌరులు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి, ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల రమేష్ ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, న్యాయవాది జాజాల రమేష్, ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, జిల్లా కార్మిక శాఖ సహాయ అధికారి అనిల్ కదం, ఎస్సై ఉదయ్ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

కాసిపేట, జూన్ 12(మనంన్యూస్) మందమర్రి ఏరియా కాసిపేట 1వ గని కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని గుర్తింపు సంగం ఏఐటియుసి నాయకులు, శుక్రవారం గని మనేజర్ సతీష్ కు వినతిపత్రం అందించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, గని లో విధులు నిర్వహిస్తున్న వివిధ క్యాటగిరి కార్మికులకు పని ముట్లు సరఫరా లేవని, నాణ్యమైన బిట్లు, డ్రిల్ రాడ్, డాగ్నేయిల్స్, యంత్రాల అదనపు పరికరాలు తెప్పించి, కార్మికులకు అందించాలని, పాత యస్డి ఎల్ యంత్రాల స్థానం లో కొత్త వాటిని తెప్పించాలని, బొగ్గు ఉత్పత్తి సాధనకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రమోషన్ అర్హులైన ఆక్టింగ్ కార్మికులను తొలగించకుండా, యాదావిదిగా కొనసాగించాలని అన్నారు. ఫిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మి నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, గని నాయకులు వి రాజేందర్, సురేష్, రంజిత్ కుమార్, అశోక్, గణేష్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాల నూతన ప్రవేశాలపై బడిబాట

మంథని జూన్12 (మనం న్యూస్) : ఖానాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నూతన ప్రవేశాల కోసం శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు సాగర్ ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య,మెరుగైన సౌకర్యాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య,బాసఅశోక్, వివోఏ పుట్టరవల్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నర్ర సుకన్య,ఆశా కార్యకర్త జంజర్ల రాజేశ్వరి, దాసరి పుష్పలత పాల్గొన్నారు.




# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రతిభా పురస్కారాలు

చిగురుమామిడి ,జూన్ 12 (మనం న్యూస్) : చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో గంగిశెట్టి మధురమ్మ వె-ంమోరియల్ ట్రస్ట్ హుజూరాబాద్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మండలంలో ప్రభుత్వ పాఠశాలలో గత పదవ తరగతి పరీక్షలో 500 కు పైగా మార్కులు సాధించిన 18 విద్యార్థులకు కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ట్రస్ట్ మెమెంటో మరియు డిక్షనరీ అందించమని ట్రస్ట్ ఫౌండర డా.గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు. వారు మాట్లాడుతూ దాదాపుగా 5 జిల్లాలో అన్ని మండలాల్లో దాదాపుగా 300 మంది విద్యార్థులకు మెమెంటోలు మరియు డిక్షనరీలు ట్రస్టు ద్వారా అందించడం జరిగిందినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తిప్పారపు శ్రీనివాస్,స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రైతు వేదికల్లో 'ఎస్ఐఆర్'పై శిక్షణ తరగతులు

జైపూర్, జూన్ 12 (మనం న్యూస్): జైపూర్ మండల పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జైపూర్, కుందారం రైతు వేదికల్లో శుక్రవారం శిక్షణ తరగతులు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వనజారెడ్డి మాట్లాడుతూ.. 2002 ఓటరు లిస్టులో పేర్లు ఉన్న తమ కుటుంబ పెద్దల వివరాలను ఓటరు కార్డు నంబర్‌తో సహా బీఎల్ఓలకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వెబ్‌సైట్ (హెచ్ టి టి ఎస్//సి ఈ ఓ టి ఈ ఎల్ ఏ ఎన్ జి ఏ ఎన్ ఏ. ఎన్ ఐ సి. ఐ ఎన్) ద్వారా నాటి ఓటరు జాబితాను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సంతోష్, ఎంపీడీఓ సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, బీఎల్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సింగరేణిని నామరూపాలు లేకుండా చేసేందుకు కుట్రలు

**- వరుస కుంభకోణాలకు తెరలేపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- 40లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉందనేది ఒక ఫేక్ మాత్రమే**

**- పనికిరాని బొగ్గు..మట్టి పెల్లలు, బండలనే బొగ్గు అని చూపిస్తుండ్లు**

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



మంథని జూన్12 (మనం న్యూస్) : సింగరేణి సంస్థను నామరూపాలు లేకుండా చేయడం కోసమే దుర్మార్గమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రామగుండం ఆర్జీ-1, ఓసిపి-5లో శుక్రవారం రామగుండం బొగ్గు నిల్వలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్,టీజిబికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డితో,కలిసి ఆయన పరిశీలించి ప్రభుత్వం చూపిస్తున్న బొగ్గు నిల్వలు లెక్కల వాస్తవాలు వివరించారు. సింగరేణి సంస్థలో వరుస కుంభకోణాలతో సంస్థనే ప్రశ్నార్థకం చేసేలా దోపిడి జరుగుతాందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరుస కుంభకోణాలకు తెరలేపుతోందన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ ఈప్రాంతంలో అనేక మంది పేదవాళ్లకు ఉద్యోగాలు ఇచ్చిన సంస్థ అని, లక్షల కుటుంబాలు బ్రతుకుదెరువు చూపించిన సంస్థ అని ఆయన వివరించారు. కానీ ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీ కాంట్రాక్టర్‌లు,సోలార్ పవర్ ప్లాంట్, డెటోనేటర్ కాంట్రాక్ట్, పవర్ ప్రాజెక్టుల విషయంలో కుంభకోణాల పరంపర కొనసాగిస్తుందని ఆరోపించారు. అధికారిక లెక్కలు సింగరేణి వెబ్‌సైట్ ఉన్న లెక్కల ప్రకారం ఆర్జీ వన్ ఓసీ 5లో ఆరులక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వ చేసి ఉందని,సింగరేణి వ్యాప్తంగా ఆయా గనులపై నలభై లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వ ఉందని లెక్కల్లో ఉ ం దన్నారు. ప్రస్తుతం మూడు లక్షల అరువై వేల టన్నులు అని చెప్తున్నారని,కానీ ఇక్కడ మొత్తం మట్టి బెడ్డలు బండలు పనికి రాని వాటిని కుప్పలు చేసి బొగ్గు అని చూపించే ప్రయత్నం చేస్తున్నారని,కేవలం ఇక్కడ 50వేల మెట్రిక్ టన్నులు కూడా ఉన్నట్లు కన్పించడం లేదన్నారు. సంస్థను సర్వనాశనం చేయడంతో పాటు కార్మికుల జీవితాలు, ఆర్థిక అభివృద్ధితో ఆటలు ఆడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర మఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నేతృత్వంలోనే అనేక అరాచకాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇక్కడ 40లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉందనేది ఒక ఫేక్ అని ఆయన అన్నారు. నిల్వలు ఎక్కడెక్కడ చూపిస్తున్నరో అక్కడ ఇదే పరిస్థితి ఉందన్నారు. ఈ విషయంపై సీబిఐ ఎంక్వైరీ జరుపాలని, లేని బొగ్గును ఎలా సృష్టిస్తరో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని వృదా చేయడంలో ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తుందో అర్థం అవుతుందన్నారు. సింగరేణి ప్రజల ఆస్తి అని ఆ ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రభత్వంపై ఉందన్నారు. కాగా ఇటీవల గోదావరిఖనికి వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పలు విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారని, అందులో ముఖ్యంగా డిపెండెట్ ఉద్యోగాల విషయాన్ని ప్రస్థావించారని, నాలుగు వందల మంది కార్మికులను అన్‌పిట్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారనే విషయాన్ని వెల్లడించారని,ఈ క్రమంలో అధికారులు ఈ విషయం బయటకు వస్తే పరువు పోతుందని జాగ్రత్త పడుతున్నారని,రెండు రోజుల్లో కార్మికులకు ఉద్యోగనియామక పత్రాలు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారని తెలిపారు. వరుస కుంభకోణాలపై సమగ్రి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలి

మంథని,జూన్12 (మనం న్యూస్) : రాజకీయాల్లో విమర్శలు హుందాగా, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై ఉండాలని, రాజకీయాలతో సంబంధం లేని మహిళలను వివాదాల్లోకి లాగడం సరికాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల రామగుండంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలు,అనంతరం రాజాగృహంలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో చేసిన ఆరోపణలను ఖండిస్తూ శుక్రవారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయిలి శ్రీనివాస్. జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు,ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షుడు మంథని రాకేష్,ఎస్సీ సెల్ మంథని డివిజన్ ఉపాధ్యక్షులు మంథని సమ్మయ్య,మాజీ సర్పంచులు చంద్రు రాయమల్లు,మంథని కర్ణ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జిమాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎలాంటి నేర చరిత్ర లేని,మంచి విలువలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన నాయకుడని పేర్కొన్నారు. రాజ్యాంగం గురించి మాట్లాడే వారు అందులోని లౌకికవాదం, సమానత్వం వంటి విలువలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. రాజకీయాల్లో కుల,మత ప్రస్తావనలు అనవసరమని పేర్కొన్నారు. పదేపదే "మూడు ఓట్లు" అంటూ మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించడం సమంజసం కాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు."ఆ మూడు ఓట్ల వల్ల మంథని నియోజకవర్గానికి ఏమైనా నష్టం జరిగిందా? అభివృద్ధి ఆగిపోయిందా?"అని ప్రశ్నించారు. మా నాయకుడు చేసిన తప్పు ఏమిటి? పెద్ద కులంలో పుట్టడమేనా? అని ప్రశ్నించిన వారు, పెద్ద కులంలో జన్మించినప్పటికీ అన్ని కులాలు,మతాలు, వర్గాలను కలుపుకుని ముందుకు సాగే విశాల హృదయం కలిగిన వ్యక్తి శ్రీధర్‌బాబు అని కొనియాడారు..రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని మహిళల పేర్లను ప్రస్తావించడం సరికాదని అన్నారు. వ్యక్తిగత,కుటుంబ అంశాలను రాజకీయాల్లోకి లాగడం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. మంథని నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్లశ్రీను బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం మంత్రి పేరును ప్రస్తావిస్తూ విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధంగా ఉండాలని,వ్యక్తిగత దూషణలు,ఏకవచన సంబోధనలు రాజకీయ సంస్కృతికి మంచివి కావని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సర్పంచులు లక్కాకుల సత్యనారాయణ, నాగుల రాజయ్య, తోట పోశయ్య, పంతంగి లక్ష్మణ్,మాజీ ఎంపిటిల పోరం అధ్యక్షులు ఉదరి శంకర్,మాజీ సర్పంచులు ఎరుకల మధు,దోరగొర్ల శ్రీనివాస్,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య,మైనార్టీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి సల్మాన్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లికిరణ్ గౌడ్,బీసీ సెల్ మంథని టౌన్ ప్రధాన కార్యదర్శి కందుకూరి రామ్మూర్తి, నాయకులు కనవేణి రమేష్ యాదవ్ పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు




గోదావరిఖని, జూన్ 12 (మనం న్యూస్): గత రెండేళ్లుగా సింగరేణి అధికారులకు సంబంధించిన ప్రధాన సమస్యలేవీ పరిష్కారం కాకపోవడంపై అఖిల భారత బొగ్గు గనుల అధికారుల సంఘం (సిఎంఒఏఐ) సింగరేణి శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల వేతనంలో భాగమైన ప్రతిభ ఆధారిత చెల్లింపు (పిఆర్పీ) ను కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) లో చెల్లిస్తున్నప్పటికీ, సింగరేణి సంస్థలో గత రెండేళ్లుగా అమలు చేయడం లేదన్నారు. అలాగే, సిఐఎల్ లో 2026 జనవరి నుంచి వేతన శ్రేణి ఉన్నతీకరణ (పే అప్గ్రేడేషన్) అమల్లోకి వచ్చినప్పటికీ, సింగరేణి సంస్థలో ఇప్పటివరకు అమలు చేయలేదని పేర్కొన్నారు. అదనంగా, సిఐఎల్ లో అమలులో ఉన్న అనేక భత్యాలు సింగరేణి అధికారులకు అందడం లేదని, దీనివల్ల అధికారుల్లో తీవ్ర అసంతృప్తి, అసహనం పెరుగుతోందని తెలిపారు. ఈ పరిస్థితి సంస్థ అభివృద్ధి, ఉత్పాదకత, కార్యనిర్వహణపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. సింగరేణి చరిత్రలో అధికారులు ఇంత స్థాయిలో అసంతృప్తికి గురికావడం ఇదే మొదటిసారని వారు పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 2026 జూన్ 15 నుంచి దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని, అవసరమైతే సమ్మెకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు సంస్థ చైర్మన్ కు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. అలాగే, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశామని పేర్కొన్నారు. యాజమాన్యం సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గతంలో నిర్ణయించిన రిలే నిరాహార దీక్షలను వాయిదా వేసినట్లు వెల్లడించారు. అయితే, ఇప్పటి వరకు సమస్యల పరిష్కారంలో ఏలాంటి పురోగతి కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థను తమ సొంత సంస్థగా భావిస్తూ విధులు నిర్వహించే అధికారులు, ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి పరిస్థితుల కారణంగా ఆందోళన బాట పట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి అధికారుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, తద్వారా ఆందోళన కార్యక్రమాలకు దారితీయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పెంచిన స్కూల్ ఫీజులు తగ్గించాలి : ఆదివాసి సంఘాల డిమాండ్



కాసిపేట, జూన్ 12 (మనం న్యూస్) కాసిపేట మండలం దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో నడుస్తున్న డిఏవి పాఠశాల యాజమాన్యం, ఈ విద్యా సంవత్సరానికి పెంచిన ఫీజులు తగ్గించాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ విషయమై అదాని సిమెంట్ కంపెనీ జియం నరేందర్ జాన్వే, లైజన్ అధికారి తిరుపతి, అధికారులు, ఆదివాసి సంఘాల నాయకుల మధ్య జరిగిన సమావేశం లో డిమాండ్ వినిపించినట్లు, దానికి అధికారులు, ఫీజుల విషయమై సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలియ చేశారు. అనంతరం కంపెనీ గేట్ వద్ద నాయకులు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతం లో వున్న సిమెంట్ కంపెనీ, ఇక్కడి ఆదివాసీ గూడా ల అభివృద్ధి, సంక్షేమం పట్టించుకోవడం లేదని నాయకులు ఆరోపించారు. ఉచిత విద్య, వైద్యం అందించాలనే ఏజెన్సీ చట్టాలను యాజమాన్యం అమలు చేయడం లేదని విమర్శలు గుప్పించారు. పైగా ఈ విద్యా సంవత్సరానికి యాజమాన్యం, పాఠశాల ఫీజు లు పెంచడాన్ని ఖండిస్తున్నామని, గత ఏడాది కంటే ఫీజులు పెంచితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ విషయమై కంపెనీ గుర్తింపు సంగం సైతం ఫీజులు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిడాం రామ్ దాస్, ఆదివాసి, గిరిజన సంఘాల నాయకులు సిడాం అచ్యుత్ రావు, ఆడే జంగు, కొమ్ముల బాపు, మహేందర్, కనకరాజు, అనంతరావు, జనార్ధన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భీముని దుబ్బ యధా స్థానంలోని ఆలయ పునర్నిర్మాణం

**-కొబ్బరికాయ కొట్టి పూజారి ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపిన భీముని దుబ్బ ప్రజలు**



కోరుట్ల జూన్ 12 (మనం న్యూస్) : బిమునీదుబ్బ ప్రాంతంలో ఉదయం మున్సిపల్ అధికారులు తొలగించిన ఆలయాన్ని హిందువులందరూ సంఘటితమై ఇదేమి అన్యాయం అని ప్రశ్నించడంతో స్పందించిన మున్సిపల్ సంబంధిత అధికారులు యధా స్థానంలోనే ఆలయాన్ని పునర్ నిర్మాణం చేసుకోమని అనుమతి ఇచ్చి మున్సిపల్ కమిషనర్ కొబ్బరికాయ కొట్టడంతో వివాదం సద్దుమణిగింది. ఈ ఆలయం పైన కొంతమంది వ్యతిరేకత ఏర్పాటు చేయడంతో హిందువులు ఐక్యతతో యువకులు, పెద్దలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి మున్సిపల్ కమిషనర్ కి రాతపూర్వకంగా వినతి పత్రం అందజేసారు. వెంటనే స్పందించి కమిషనర్ ఆ దేవాలయం వద్దకు చేరుకొని సమస్యను పరిష్కారం చేసి వారే స్వయంగా కొబ్బరికాయ కొట్టి గుడి నిర్మాణాన్ని ప్రారంభించారు. కొరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల గంగాధర్ వసంత కి మున్సిపల్ కమిషనర్ కి భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కస్తూరి లక్ష్మినారాయణ కి రాష్ట్ర నాయకులు రుద్ర శీను కి జగిత్యాల జిల్లా బిజెపి ఎండోమెంట్ సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్ కి భీముదుబ్బ ప్రజలందరూ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. హిందువుల ఐక్యత వర్ధిల్లాలి జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ ప్రజలు నినాదాలు చేశారు.

# విద్యుత్ షాక్‌తో మూడు గేదెలు మృతి



గోదావరిఖని, జూన్ 12 (మనం న్యూస్): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ జనగామ గోదావరి ఒడ్డున ఈదురుగాలులకు ఎస్-ఎస్ 37/63 కేవిఏ ట్రాన్స్ ఫార్మర్ ఎల్ టి లైన్ లో ఫిన్ ఇన్సులేటర్ డ్యామేజ్ అవడంతో వైర్లు తెగి పొలాల్లో పడ్డాయి. మేతకు వెళ్లిన సుందిళ్ల గ్రామానికి చెందిన సుంకరి బాలకృష్ణకు చెందిన రెండు సూడి గేదెలు రూ.1.60 లక్షా అరువై వేలు,, సుంకరి రమేష్ కు చెందిన ఒక సూడి గేదె రూ.1.50 లక్షా యాభై వేలు విద్యుత్ షాక్ తో మూడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. స్థానికులు సమాచారం మేరకు 6వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల శ్యామని-రమేష్ ఎన్పీడిసిఎల్ అధికారులకు సమాచారం ఇచ్చి పరిశీలించారు. అలాగే గేదెలను వెటర్నరీ వైద్యులు పంచనామా చేసి రైతుల సమక్షంలో పూడ్చి పెట్టారు. అనంతరం కార్పొరేటర్ ఆవుల శ్యామని రమేష్ మాట్లాడుతూ... విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి చెందటం బాధాకరమని అన్నారు. మృతి చెందిన పాడి గేదెల అంచనా విలువతో గేదెల యాజమానులకు నష్ట పరిహారం చెల్లించాలని ఎన్పీడిసిఎల్ అధికారులను కోరినట్లు పేర్కొన్నారు.

# బెల్లంపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు

**- మార్కెట్ కమిటీ చైర్మన్ గా రత్నం సుకుమారి**



బెల్లంపల్లి, జూన్ 12,(మనం న్యూస్) : బెల్లంపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటయింది. బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా రత్నం సుకుమారి, వైస్ చైర్మన్ గా సంగర్స్ రవీందర్రావు ని నియమిస్తూ వ్యవసాయ మార్కెట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె సురేందర్ మోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకట్ స్వామిని మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చైర్మన్ నియామకం పూర్తయిందని, త్వరలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నిర్వహించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగాం శెట్టి సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గంగాధర, జూన్ 12, ( మనం న్యూస్ ) : గంగాధర మండలం గట్టు భూత్కూరు గ్రామంలో సీతారామ రైతు సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని గ్రామ సర్పంచ్ మల్యాపురం రాజేశ్వరి రాజేశం గౌడ్, ఉప సర్పంచ్ గుండ కనకయ్య ముదిరాజ్ అధ్యక్షతన శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కంకణాల కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండా రాజమల్లు, ఉపాధ్యక్షులుగా పొత్తూరి మల్లయ్య, మారాజు లింగయ్య, కోశాధికారిగా సాయిల శ్రీనివాస్, కార్యదర్శులుగా బుర్ర సత్తయ్య, ఉప్పునీటి కనకయ్య, శనిగరం రాయమల్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని రైతులందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# తల్లి అవుట్ కూతురు ఇన్

## -బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా రత్నం సుకుమారి

## - పాలకవర్గం నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ



బెల్లంపల్లి, కాసిపేట, జూన్ 12(మనంన్యూస్)బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నామినేటెడ్ పై కొంత కాలంగా నియోజకవర్గం లో కొనసాగుతున్న ఉత్కంట కు శుక్రవారం తో తెరపడింది. కాకపోతే ముందుగా ప్రకటించినట్టు రత్నం లక్ష్మి కాకుండా, ఆమెకు బదులు కూతురు రత్నం సుకుమారి చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా సంగర్సు రవీందర్, మరో మరో పది మంది డైరెక్టర్ లుగా, నామినేట్ చేస్తున్నట్టుగా, వ్యవసాయ మార్కెట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. అయితే గత పాలకవర్గం కాలపరిమితి ముగిసి, దాదాపు ఏడాదిన్నర కాలానికి ఈ ఏడాది జనవరి లో, కాసిపేట మండల కేంద్రానికి చెందిన దుర్గం లక్ష్మి చైర్మన్ గా , పదకొండు మంది డైరెక్టర్ లుగా సంబంధిత శాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ ఆదేశాల మేరకు జాబితా విడుదల చేశారు. దాంతో నామినేటెడ్ పదవుల పై ఆశలు పెట్టుకున్న కొంత మంది నాయకులు ఖంగు తిన్నారు. ఎస్సి మహిళా అభ్యర్తికి రిజర్వ్ చేయడం, రాజకీయాల కు సంబంధం లేని ఒక మహిళా కు చైర్మన్ గిరి కట్టపెట్టడం పై నాయకుల నుండి విమర్శలు వెలువెత్తాయి. అయినా పార్టీ నాయకత్వం, నియోజక వర్గ శాసన సభ్యులు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేది లేదనే ధోరణి తో వ్యవహరించడం తో పార్టీ శ్రేణులు కొంత వెనక్కి తగ్గారు. యిదే సమయం లో రత్నం లక్ష్మి చైర్మన్ గా నియమిస్తూ ప్రకటన వెలువడ్డాక, సంతోషం లో వున్న లక్ష్మి ని పలువురు అభినందనలు, సన్మానాలు చేయడం, పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనడం చేశారు. అయితే నామినేటెడ్ పాలకవర్గం ప్రకటించి ఆరుమాసాలు అవుతున్నప్పటికీ, ప్రమాణ స్వీకారం చేసేది ఎపుడు,పాలకవర్గం కొలువు తీరేది ఎన్నటికీ... అనే నైరాష్యం వెంటాడుతున్న క్రమంలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో జరిగిన ఒక కార్యాక్రమంలో చైర్మన్ పేరు మార్పుతో పాలక వర్గం ప్రకటించడం, త్వరలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లకు సన్నాహాలు చేపట్టెందుకు ఆదేశాలివ్వడం తో ఇన్నాళు ్ల గా నెలకొన్న సందిగ్ధ నికి తెరపడినట్లయిందని పలువురు అంటున్నారు.

## భాజపా నాయకుల టిఫిన్ బైఠక్ కార్యక్రమం



జమ్మికుంట, జూన్ 12 (మనం న్యూస్): భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ విజయవంతంగా 12 సంవత్సరాల సుపరిపాలన అందిస్తున్న సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచన మేరకు శుక్రవారం జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఆబాది జమ్మికుంట జిల్లా పరిషత్ హైస్కూల్ లో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ... స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా శనివారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులను, బయట ప్రదేశాలను శుభ్రం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం



జమ్మికుంట, జూన్ 12 (మనం న్యూస్): జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామ పరిధిలోని అంబేద్కర్ కాలనీ కి చెందిన బోయిని ఎల్లమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా.. మృతురాలి కుటుంబ సభ్యులను సర్పంచ్ పోల్సాని వినోద-నారాయణరావు కుమారుడు పోల్సాని వేణురావు పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేల ఆర్థిక చేయూతను అందించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా ఉ ంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ రెబెల్లి వెంకటేష్, వార్డు సభ్యులు మాట్ల సురేష్, పుల్లూరి రాజేశ్వరి-రాములు, బండారి ప్రశాంత్, కుటుంబ సభ్యులు బోయిని అంకుష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్

## విధుల్లో నిర్లక్ష్యం వద్దు... అందరం సమన్వయంతో కలిసి పనిచేద్దాం

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





గోదావరిఖని, జూన్ 12 (మనం న్యూస్): పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్ కార్యక్రమమని, ప్రతి శనివారం కమీషనరేట్‌లో పోలీస్ సిబ్బందిని కలుస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారుల కోసం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపి హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి వృత్తిపరమైన అనుభవాలు, సమస్యలు, వినతులను ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, ఏదైనా సమస్యను దర్బార్‌లో చెప్పేందుకు ఇబ్బందిగా అనిపిస్తే కార్యాలయానికి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చని సూచించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... మనమందరం ఒక కుటుంబమని, సమన్వయంతో, క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించడం ద్వారా రామగుండం కమిషనరేట్‌కు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణ, మంచి ప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అధికారులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. సిబ్బంది చేయాల్సిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేశారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి విధుల్లో నిర్లక్ష్యం వహించినా, పోలీస్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రవర్తించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖ, యూనిఫామ్‌పై గౌరవం ఉంటే చట్టవ్యతిరేక పనుల వైపు ఆలోచనలు రావని పేర్కొన్నారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా మానసిక, శారీరక ఒత్తిళ్ల నుంచి దూరంగా ఉండవచ్చన్నారు. కుటుంబ సభ్యులు, పిల్లలతో సమయం గడపాలని, వ్యక్తిగత కారణాలతో ఏర్పడే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని తెలిపారు. కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రతి శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పనిచేసే సిబ్బందిని కలుస్తామని, ఏవైనా సమస్యలు లేదా వినతులు ఉన్నట్లయితే కార్యాలయానికి వచ్చి నేరుగా కలవవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (అడ్మిన్) కే శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, సంపత్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుబాయిలో 'బుర్జీల్' ప్రతినిధులను కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## రోడ్డు ప్రమాద బాధితులకు భారీ సహాయం ప్రకటించిన డా. షంషీర్ వయలిల్ ను హైదరాబాద్ కు ఆహ్వానించిన ఎమ్మెల్యే

## మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూ. 26 లక్షలు సహాయం



మల్యాల, జూన్ 12, ( మనం న్యూస్ ) : దుబాయిలో బుర్జీల్ ప్రతినిధులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిశారు. ఇటీవల దుబాయిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురు కార్మికులు, గాయపడిన తొమ్మిది మందికి 10 లక్షల దిర్హాంలు (రూ. 2.60 కోట్లు) మానవతా సహాయ ప్యాకేజీ ప్రకటించిన యూఏఈ కి చెందిన బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త, బిలియనీర్ డా. షంషీర్ వయలిల్ కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. డా. షంషీర్ వయలిల్ అందుబాటులో లేనందున, ఆయన కంపెనీ ప్రతినిధులు ఎ. విజయ కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, ఎం. ఉన్ని కృష్ణన్, డా. పంకజ్ కుమార్ భట్ లను శుక్రవారం దుబాయిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్ కొట్టాల సత్యం గౌడ్, దుబాయి లోని తెలంగాణ సామాజిక కార్యకర్తలు జువ్వాడి శ్రీనివాస రావు, శామ్యూల్ దామెర, సలావుద్దీన్, ఎస్వి రెడ్డి,హా ద్యాగతిహామహిపాల్ యాదవ్, సుతారి సత్యనారాయణ, కోరెపు మల్లేష్, ముత్యం శంకర్ లు ఉ న్నారు.హాఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం, డా. షంషీర్ వయలిల్ తో సహా 'బుర్జీల్' ప్రతినిధులను హైదరాబాద్ కు ఆహ్వానించారు. సీఎం ఏ. రేవంత్ రెడ్డి సమక్షంలో మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేద్దామని ప్రతిపాదించారు. ప్రమాదంలో మృతిచెందిన ఏడుగురిలో, ముగ్గురు జగిత్యాల జిల్లాకు చెందిన వారున్నారు. ఒక్కొక్కరికి లక్ష దిర్హాంలు (రూ. 26 లక్షలు) చొప్పున ఆర్థిక సహాయం అంద చేయనున్నారు. గాయపడిన తొమ్మిది మందికి వైద్య చికిత్స, పునరావాసం, ప్రభావిత కుటుంబాల పిల్లల విద్య కోసం కూడా ఆర్థిక సహాయం చేస్తారని అన్నారు. అంతకు ముందు రోజు ఎమ్మెల్యే దుబాయి లోని భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించి కాన్సులేట్ అధికారులను కలుసుకున్నారు. మృతదేహాల తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని రాషేద్ ఆసుపత్రిలో పరామర్శించారు. కాగా ఎమ్మెల్యే పర్యటనను దుబాయి లోని సామాజిక కార్యకర్తలు గుండెల్లి నర్సింలు, సుతారి సత్యనారాయణ, హైదరాబాద్ నుంచి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి లు సమన్వయం చేశారు.

# పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి



పెద్దపల్లి, జూన్ 12 (మనం న్యూస్) : గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎరవెల్లి ముత్యంరావు, జిల్లా అధ్యక్షుడు సిపెల్లి రవీందర్ మాట్లాడుతూ, పంచాయతీ ఉద్యోగులకు మెడకు ఉరితాడుగా మారిన మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని కోరారు. అలాగే ప్రతి నెల 1వ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని, పంచాయతీ సిబ్బందిని రెండో పీఆర్సీలో గుర్తించి జీవో నెం.51ను సవరించాలని, ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదాల్లో మరణించిన లేదా గాయపడిన కార్మికులకు రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ప్రతి పంచాయతీ సిబ్బందికి బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. మరణించిన కార్మికుల అంత్యక్రియల కోసం రూ.30 వేల ఆర్థిక సాయం అందించాలని, పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో అనేక గ్రామ పంచాయతీలలో 4 నుంచి 5 నెలల వరకు వేతన బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. మరణించిన ఉద్యోగుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, పైడిపల్లి నాగయ్య, జంగంపల్లి నరేష్, కునమల్ల అశోక్, రెడ్డిమల్ల నాగేశ్వర్, సహాయ కార్యదర్శులు దొంత కనుకయ్య, కోశాధికారి ఎండి గౌసొద్దీన్, తిట్ల శ్రీనివాస్, ఆకుల నరేష్, సురేష్, నాయకులు బైరి శంకర్, తమ్మనవేని శంకర్, రాజేష్, భీమయ్య, దేవేందర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

**-తాండూర్‌లో మహాత్మ జ్యోతిబా పూలే నూతన వసతి గృహానికి శంకుస్థాపన**



తాండూర్ జూన్ 12 (మనం న్యూస్) : "నాణ్యమైన విద్యకు నాణ్యమైన వసతి కూడా అవసరమే" అనే లక్ష్యంతో తాండూర్ మండల కేంద్రంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించబడనున్న మహాత్మ జ్యోతిబా పూలే నూతన వసతి గృహ భవనానికి శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కలిసి శంకుస్థాపన చేసి, భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం, వారి ఉన్నత భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు. పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ద్వారా వారు విద్యారంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం లభిస్తుందని, ఈ నూతన వసతి గృహం వారి సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్, తహసిల్దార్ జోత్స్న ఎంపీడీవో శ్రీనివాస్, తాండూర్ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ , కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వెంకటేష్,ద్వారకాపూర్ సర్పంచ్ తిరుపతి,అచ్చులాపూర్ సర్పంచ్ స్రవంతి-శ్రీనివాస్ , తాండూరు ఉప సర్పంచ్ సత్యనారాయణ , జ్యోతిరావు పూలే పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ వినోద్ తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన శంకర్ , ఈసా ,మాజీ గ్రంథాలయ చైర్మన్ మహేందర్ రావు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు ,మాజీ జడ్పీటీసీ సాలిగామ భానయ్య ,మాజీ ఎంపీపీ లు సిరంగి శంకర్ ,మాస వెంకటస్వామి సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కూలీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది



గోదావరిఖని/అంతర్గాం, జూన్ 12 (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ శుక్రవారం అంతర్గాం మండలం లంబాడితండా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం (100 రోజుల పనులు) కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ... ఉపాధి హామీ పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో చర్చించానని అన్నారు. వేతనాల చెల్లింపులు, పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కూలీల సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మీ సమస్యలు మా బాధ్యత అని వాటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఎల్లప్పుడూ మీతోనే ఉంటారని మనాలి రాజ్ ఠాకూర్ భరోసా కల్పించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



వీణవంక, జూన్ 12 (మనం న్యూస్): వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) మరియు గ్రామ యువత ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 350 మందికి పైగా గ్రామస్తులకు ఉచితంగా షుగర్ మరియు బీపీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం 112 మందిని ఈసీజీ పరీక్షలకు సూచించగా, వారిలో 85 మందికి 2డి ఎకో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా 25 మందికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వారికి తదుపరి వైద్య పరీక్షలు మరియు చికిత్సల కోసం ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్షులు డాక్టర్ కనవేన తిరుపతి, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సంతోష్ మోధాని, డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ దేవేందర్ రెడ్డి, గైనకాలజిస్టులు, న్యూరో వైద్యులు, చర్మవ్యాధి నిపుణులు, ఆర్థోపెడిక్ వైద్యులు పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. గ్రామ యువత స్వచ్ఛందంగా పాల్గొని శిబిరం నిర్వహణలో సహకరించడంతో పాటు వచ్చిన గ్రామ ప్రజలకు మరియు వైద్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. ఈ వైద్య శిబిరం ప్రధాన ఉద్దేశ్యం "ఆరోగ్య నర్సింగాపూర్" నిర్మాణంతో పాటు ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు లేని గ్రామంగా నర్సింగాపూర్‌ను తీర్చిదిద్దడమేనని నిర్వాహకులు తెలిపారు.

# రైతుల మోసాలకు చెక్

**విత్తనాలు, ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా**

**ప్రతి కొనుగోలుకు బిల్లు తప్పనిసరి**

**జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ హెచ్చరిక**



నెన్నెల, జూన్ 12 (మనం న్యూస్): రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తెలిపారు. రైతులను మోసం చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నెన్నెల మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను టాస్క్‌ఫోర్స్ బృందంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, లైసెన్సులు, బిల్లుల జారీ విధానాన్ని పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు అందజేయాలని దుకాణదారులను ఆదేశించారు. రైతులు కూడా బిల్లులు తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. దుకాణాల్లో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల స్టాక్ వివరాలను నోటీసు బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాలు, నాణ్యతలేని వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించడం, నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు అమ్మకాలు జరపడం వంటి చర్యలు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు. రైతులను దోచుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సురేఖ స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో పాటు మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన, ఎస్సై రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కర్ణకొండ శ్రావణికి సి.ఆర్.ఐ. పంప్స్ ఉత్తమ రైతు పురస్కారం




నెన్నెల,జూన్ 12(మనం న్యూస్ ) : మంచిర్యాల జిల్లా, నెన్నెల మండలం, బొప్పారం గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతురాలు కర్ణకొండ శ్రావణి గారు వ్యవసాయ రంగంలో విశేష ప్రతిభ కనబరిచి అధిక దిగుబడులు సాధించినందుకు సి.ఆర్.ఐ. పంప్స్ ఉత్తమ రైతు పురస్కారం అందుకున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా రాజేంద్రనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ఆమెకు ప్రదానం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), బెల్లంపల్లి శాస్త్రవేత్తల సాంకేతిక మార్గదర్శకత్వం, శిక్షణలు, క్షేత్రస్థాయి సలహాలు మరియు నిరంతర సహకారంతో ఆమె వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించి విశేష ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కేవీకే బెల్లంపల్లి శాస్త్రవేత్తలు కర్ణకొండ శ్రావణి ని అభినందిస్తూ, రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు, అధిక ఆదాయం సాధించవచ్చని తెలిపారు. ఈ పురస్కారం జిల్లాలోని ఇతర రైతులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.కేవీకే బెల్లంపల్లి కార్యక్రమ సమన్వయకర్త మరియు శాస్త్రవేత్తలు కర్ణకొండ శ్రావణి ని అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్‌ల బదిలీ



మంథని జూన్12 (మనం న్యూస్) మల్టీ జోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న 8 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సి ఎస్ బి లో పనిచేస్తున్న ఎల్ఐఎను అశ్వాపురం కు అసిఫాబాద్ సిసిఎస్ లో పనిచేస్తున్న బుద్దే స్వామిని మంథని సర్కిల్ కు, అశ్వాపురంలో పనిచేస్తున్న అశోక్ ను ఖమ్మంకు,సిసిఎస్ మెదక్ లో పనిచేస్తున్న కృష్ణమూర్తిని మెదక్ రూరల్ సర్కిల్ కు, మంచిర్యాల ట్రాఫిక్ లో పనిచేస్తున్న వేణు చందర్ ను సిఎస్బి రామగుండంకు,మెదక్ రూరల్ లో పనిచేస్తున్న జార్జ్ ను ఐజిపి కార్యాలయానికి, రామగుండం సిఎస్బి లో పనిచేస్తున్న హన్మన్తు మంచిర్యాల ట్రాఫిక్ కు మంథనిలో పనిచేస్తున్న బి.రాజును ఐజిపి కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తరులు జారీ చేశారు.

# ప్లాస్టిక్ వాడితే రూ. 5 వేల జరిమానా

రాయికల్,జూన్ 12(మనం న్యూస్) : గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం మానేయాలని సర్పంచ్ నీరటి శ్రీనివాస్ సూచించారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సభ లో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని కిరాణం,చికెన్ సెంటర్ల తో పాటు అన్ని వ్యాపార సంస్థల్లో ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని ప్రకటించారు. నేటి నుంచి 15 రోజుల వరకు గడువు ఇచ్చారు. ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, వినియోగించినా రూ. 5,000 జరిమానా విధించబడుతుందని ఆయన తెలిపారు . పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజేష్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, కారోబార్ కిషోర్ పాల్గొన్నారు

# అందరు మొక్కలు నాటాలి

రాయికల్, జూన్ 12(మనం న్యూస్) : మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి భాధ్యత అని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ అన్నారు. రాయికల్ పట్టణంలోని 6వార్డులో పెద్ద చెరువు వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ వేముల మౌనిక రాము, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం




నెన్నెల, జూన్ 12 (మనం న్యూస్): అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మంచిర్యాల జిల్లా 4వ మహాసభ నెన్నెల మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన సుమారు 100 మంది ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని రైతాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభం, భూహక్కుల అంశాలపై విస్తృతంగా చర్చించారు. మహాసభ ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు ఏ. లాల్‌కుమార్ సంఘ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రైతాంగ ఉద్యమాల్లో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో దేశ వ్యవసాయ రంగాన్ని బహుళజాతి సంస్థల చేతుల్లోకి నెట్టే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. రైతులకు అందాల్సిన సబ్సిడీలను క్రమంగా తగ్గించడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దున్నేవానికి భూమి, పోడు భూములకు పట్టాలు, పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు చట్టబద్ధ హామీ వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టామని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం–2006, పీసా చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రైతు సంక్షేమానికి కీలకమైన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. దేశంలోని భూములు, అడవులు, ఖనిజ సంపద, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రైతాంగం ఐక్య పోరాటంతో వెనక్కి తీసుకునేలా చేసిన చారిత్రాత్మక విజయాన్ని గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని సూచించారు. ఈ మహాసభలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. లాల్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి, జిల్లా నాయకులు పోచన్న, లచ్చన్న, రాజేష్, కిష్టన్న, రమేష్, రాజక్క, ఆఫ్రికా నక్క, తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికల ఎస్ఎంహెచ్ హాస్టల్ ను మంథనిలో పునః ప్రారంభించాలి



మంథని జూన్12 (మనం న్యూస్) : ఎస్సీ బాలికల(ఎస్ఎంహెచ్) హాస్టల్లో తరలింపు మంథని విద్యార్థుల భవిష్యత్తు అనే అంశంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బందెల రాజ్ కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ,వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం,ఐడిసిఎస్ స్వచ్ఛంద సంస్థ,దళిత ఐక్యవేదిక,విద్యార్థి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ హాజరై మాట్లాడుతూ మంథనిలో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాడి తెచ్చుకున్న ఎస్ఎంహెచ్ హాస్టల్లోనూ ఏఎస్డబ్ల్యు, డిఎస్డివో మూసివేసే దిశగా ప్రయత్నాలు చేస్తూ మంథని విద్యార్థులకు చదువును దూరం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.గత సంవత్సరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం వల్ల ఎస్సీ బాలికల ఎస్ఎంహెచ్ హాస్టల్ కు ఇండివిద్యువల్ వార్డెన్ కేటాయించడం జరిగిందన్నారు.అప్పటినుంచి ఇప్పటివరకు ఏ విద్యార్థిని కూడా తీసుకోకుండా హాస్టల్లో మూసివేసే దిశగా ఇన్చార్జి తీసుకున్న వార్డెన్ ప్రయత్నాలు చేసిందన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభంలోనే హాస్టల్ తీసుకుపోయి పెద్దపల్లి లో నెలకొల్పారు అంటే మంథనిలోని పేద విద్యార్థులకు చదువును దూరం చేసే విధంగా ఎస్.డబ్ల్యువో , డిఎస్డివో చూస్తున్నారన్నారు. గతంలో కూడా ఇక్కడున్నటువంటి ఏ ఎస్ డబ్ల్యు కార్యాలయాన్ని తరలించి ఇక్కడి నుండి పేద ప్రజలకు అందుబాటులో లేకుండా చేయడం జరిగిందన్నారు.అలాగే ఇక్కడున్నటువంటి ఎస్సీ బాలికల ప్రీమెట్రిక్ హాస్టల్ ను కూల్చివేసి అక్కడ మున్సిపల్ ఆఫీస్ కు స్థలాన్ని కేటాయించడం జరిగిందని,ఇక్కడున్నటువంటి ఎస్సీ డిపార్ట్మెంట్ కి సంబంధించిన హాస్టలను మూసివేసి దిశగా డిఎస్డివో వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. మంథని నుండి హాస్టల్లో ను పెద్దపల్లికి తరలిస్తా ఉంటే మరి మంత్రి ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. మంథని నుంచి తరలించిన హాస్టల్ ను వెంటనే మంథనిలో పునఃప్రారంభించి ఇక్కడ ఉన్నటువంటి పేద విద్యార్థుల చదువుకు తోడ్పడాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు.లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రి కార్యాలయాన్ని,జిల్లా వ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్,ఐడిసిఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు ఎల్పుల సురేష్, తెలంగాణ రైతు సంఘం నాయకులు రాపల్లి తిరుపతి, దళిత ఐక్యవేదిక నాయకుడు బూడిద తిరుపతి,విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి దిగంబర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకుంటేనే యూరియా లభ్యం

మంథని జూన్12 (మనం న్యూస్) ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకుంటేనే యూరియా లభిస్తుందని ఏడిఏ అంజని మిశ్రా తెలిపారు.సురయ్యపల్లి రైతు వేదికలో మంథని మండలం ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంథని ఏడిఏ అంజని మిశ్రా మాట్లాడుతూఎలినీలో ప్రభావం దృష్ట్యా స్వల్పకాలిక పంటలు వేసుకోవాలనీ, ఎరువులు తక్కువ మోతాదులో వినియోగించాలని ఆమెవివరించారు.ఎరువుల డీలర్స్ అందరూ ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని,స్టాక్ బోర్డు,స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్ తప్పనిసరిగా మైంటైన్ చేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని మండల వ్యవసాయ అధికారి నవ్య,డీలర్లు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీల భద్రతపై అలసత్వం

**ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పని ప్రదేశం సందర్శన**

**సిర్సా కూలీలకు సదుపాయాలు కల్పించని అధికారులు**

**ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలకు గ్రామస్తుల డిమాండ్**





కోటపల్లి జూన్ 12 (మనం న్యూస్) : గ్రామీణ పేదలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో తీవ్ర నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం, కూలీల హక్కుల పట్ల అధికార యంత్రాంగం నిర్లిప్త వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని ఎంఎస్ఎఫ్ జిల్లా కో-ఇంచార్జి జిల్లాపెల్లి సుగుణాకర్ విమర్శించారు. శుక్రవారం కోటపల్లి మండలంలోని సిర్సా గ్రామ కూలీలు అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుగుణాకర్ మాట్లాడుతూ, పని ప్రదేశంలో తప్పనిసరిగా ఉండాల్సిన తాగునీరు, శక్తినిచ్చే పానీయాలు, గ్రీవెన్స్ రిజిస్టర్, ఫస్ట్ ఎయిడ్/మెడికల్ కిట్ వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో లేవని తెలిపారు. మండుతున్న ఎండల్లో రోజంతా శ్రమిస్తున్న కార్మికులకు కనీస రక్షణ చర్యలు కూడా కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇటీవల పనికి వెళ్తున్న ఆటోలోకి పాము రావడంతో భయాందోళనకు గురైన కూలీలు కిందపడటంతో పలువురికి గాయాలైన ఘటనను ఆయన గుర్తుచేశారు. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స కోసం మెడికల్ కిట్ తప్పనిసరి అయినప్పటికీ, అలాంటి ఏర్పాట్లు లేకపోవడం కూలీల భద్రత పట్ల అధికారుల వైఖరిని ప్రశ్నార్థకంగా మారుస్తోందన్నారు. కూలీల ప్రాణాల కంటే కాగితాలపై నమోదయ్యే నివేదికలకే ప్రాధాన్యత ఇస్తున్నారా అని ప్రశ్నించారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని గ్రామ కార్యదర్శి సూచించినప్పటికీ, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి రెడ్డి పట్టించుకోలేదని ఆరోపించారు. కూలీల సంక్షేమం కోసం అమలు చేయాల్సిన నిబంధనలను క్షేత్రస్థాయిలోనే విస్మరించడం దురదృష్టకరమన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం నిర్ణీత గడువులో చెల్లించాల్సిన వేతనాలు సకాలంలో జమ కావడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. శ్రమించిన కూలీ కోసం వారాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి పేద కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. కూలీల సమస్యలను తెలుసుకునేందుకు వచ్చిన వారిని అడ్డుకునే ప్రయత్నాలు జరిగినట్లు స్థానికులు ఆరోపించడం మరింత ఆందోళనకరమన్నారు. ప్రజల సమస్యలను వినాల్సిన అధికారులు వాటిని పరిష్కరించాల్సింది పోయి వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం అధికారుల దయాదాక్షిణ్యాలపై నడిచే కార్యక్రమం కాదని, అది పేదల చట్టబద్ధ హక్కు అని సుగుణాకర్ స్పష్టం చేశారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలను వెంటనే కల్పించడంతో పాటు వేతనాల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో, డీఆర్డీఓతో పాటు సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వాస్తవ పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై, ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సిర్సా గ్రామ అధ్యక్షుడు జిల్లాపెల్లి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జిల్లాపెల్లి రాకేష్, ఉపాధ్యక్షుడు అరె సత్యనారాయణ, జనగామ చంద్రు, రాతిపెల్లి గణేష్, రేవెల్లి సతీష్, రాతిపెల్లి రవి, గగ్గూరి గణేష్, గగ్గూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకం



భీమిని జూన్ 12 మనం న్యూస్ : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం ఏర్పాటు చేశారు. శుక్రవారం బెల్లంపల్లి క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే గడ్డం. వినోద్ సమక్షంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ చైర్మన్ గా రత్నం. సుకుమారి, వైస్ చైర్మన్ గా సంఘర్స్ రవీందర్రావు నియమిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె. సురేంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్,వైస్ చైర్మన్ లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సమర్థవంతమైన పాలన అందించాలని అన్నారు. రైతులకు,వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ధన్యవాదాలు తెలిపిన వైస్ చైర్మన్ రవీందర్రావు.... మార్కెట్ కమిటీ పాలకవర్గశీ నియామకల్లో ఎమ్మెల్యే చూపిన చొరవ తోనే మాకు పదవి దక్కిందని వైస్ చైర్మన్గా నియమించినందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ధన్యవాదాలు తెలుపుతున్నామని. మాపై ఉంచిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు మేలు చేసే విషయంలో ముందుంటామని తెలిపారు

# మానవత్వం చాటుకున్న సామాజికవేత్త తూడి లచ్చన్న



గంగాధర, జూన్ 12, ( మనం న్యూస్ ) : గంగాధర మండలం లోని ఉప్పర మల్యాల, వెంకటయ్య పల్లి గ్రామాలకు చెందిన బాదిత కుటుంబాలకు సామాజికవేత్త తూడి లచ్చన్న ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకుంటున్నారు. వెంకటాయ పల్లి గ్రామానికి చెందిన రావుల తిరుపతి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా లచ్చన్న వెంకటాయపల్లి గ్రామంలోని మృతుని కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. అలాగే మండలంలోని ఉప్పరమల్యాలలో గల గ్రామ పంచాయతీ పరిశుద్ధ కార్మికుడు మల్లయ్యకు ఆర్థిక సహాయం అందజేశారు. మల్లయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి గ్రామ సర్పంచ్ ముద్దం నగేష్ లచ్చన్నకు తెలపగానే వెంటనే స్పందించిన తూడి లచ్చన్న తక్షణ సహాయం కింద 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఉప్పర మల్యాల గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన అడగగానే ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు లచ్చన్నకు గ్రామం రుణపడి ఉంటదని పేర్కొంటూ గ్రామ పంచాయతీ పాలకవర్గం తరుపున సర్పంచ్ నగేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రామాలయం అభివృద్ధికి విరాళం

గంగాధర, జూన్ 12, ( మనం న్యూస్ ) : గంగాధర మండలం వెంకటాయ పల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన రామాలయానికి సామాజికవేత్త తూడి లచ్చన్న విరాళం అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా లచ్చన్న శ్రీ సీత సమేత రామచంద్రస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గంకిడి నరసింహారెడ్డికి ఆలయ అభివృద్ధి కోసం పదివేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తూడి లచ్చన్నను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎల్ యువసేన సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.



# గూడెం గుట్టకు ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



దండేపల్లి జూన్ 12 (మనం న్యూస్): రెండో అన్నవరం గా ప్రసిద్ధి చెందిన దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనా రాయ ణ స్వామి ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కొక్కరాల ప్రేమ్ సాగర్ స్థానికరావుడి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ వి.రాములు, గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ లతో గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ నెల 13వ తేదీన ఉదయం జిల్లాలోని దండేపల్లి మండలం శ్రీ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం పునర్నిర్మాణం, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, ఎంపీడీవో జాగర్లమూడి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గడ్డివానిపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం



ఇల్లందకుంట, జూన్ 12 (మనం న్యూస్): ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా గడ్డివనిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను విద్యార్థుల అటెండెన్స్ శాతం జీరో ఉండడం వలన పాఠశాల మూసి వేయడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జిల్లా విద్యాధికారి మరియు మండల విద్యాధికారిని కలిసి తమ గ్రామ పరిస్థితి గురించి మరియు ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల గురించి వివరించినట్లు చెప్పారు. స్పందించిన విద్యాశాఖ అధికారులు గ్రామానికి విద్యార్థుల శాతాన్ని బట్టి ఉపాధ్యాయుని కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా శుక్రవారం గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఉండే సౌకర్యాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించినట్లు చెప్పారు. ఈ సంవత్సరం తమ పాఠశాలను రీఓపెనింగ్ చేసుకుంటామనే నమ్మకం తమకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సంతోష్, శ్రీనాథ్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ




కరీంనగర్ స్పోర్ట్స్ జూన్ 12 (మనం న్యూస్) : రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో నిర్వహిస్తున్న గోపాలరావుపేట క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ లో పాల్గొంటున్న వేదిక్ వారియర్స్ క్రికెట్ టీం కి కరీంనగర్ లోని ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం స్పాన్సర్ చేస్తూ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, క్రీడల పట్ల అవగాహనను కలుగుతుందని యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండేందుకు క్రీడలు తోడ్పడతాయని అన్నారు. గ్రామీణ యువకులలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు ఇలాంటి మరెన్నో టోర్నమెంట్లు నిర్వహిస్తామని డాక్టర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

## శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఏఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్

వేములవాడ,జూన్12(మనం న్యూస్):వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ సచిన్ సావంత్, ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారీ ఎల్. రమాదేవి, డిప్యూటీ ఈవో శ్రీ భాస్కర్ శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీ జి. అశోక్ కుమార్, ప్రోటోకాల్ మరియు ఆలయ పర్యవేక్షకులు శ్రీ జి. శ్రీనివాస్ శర్మ , ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, జూన్ 22(మనం ప్రతినిధి ):ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,367 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,798 ముగ్గు పోశామని, 5,014 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 4,362 ఇండ్లు గోడల లెవెల్ లో, 4,012 స్లాబ్ లెవెల్ లో, 2,834 ఇండ్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారికి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ.. పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. ప్రతి ఎంపీడీఓ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులతోసమావేశం కావాలని మండలానికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి.. ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు లబ్ధిదారులకు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు వినియోగించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని, సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓలు ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇండ్ల నిర్మాణాలకు ఎక్కడా ఇసుక కొరత లేదని స్పష్టం చేశారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి : అదనపు కలెక్టర్ చంద్రయ్య



నెన్నెల, జూన్ 12 (మనం న్యూస్): ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ చంద్రయ్య సూచించారు. నెన్నెల మండలంలోని చిత్తాపూర్ రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన, శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2002 సంవత్సరపు ఓటరు జాబితాలో పేర్లు నమోదై ఉన్న కుటుంబ పెద్దల వివరాలను గుర్తించి, వారి ఓటరు గుర్తింపు కార్డు (ఈపిక్) నంబర్లతో సహా సంబంధిత బీఎల్ఓలకు అందించేలా ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హులు జాబితాలో చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సభ్యుల పాత ఓటరు నమోదు వివరాలను సులభంగా పొందేందుకు ఎన్నికల శాఖ అధికారిక వెబ్సైట్లో 2002 నాటి ఓటరు జాబితా అందుబాటులో ఉందని తెలిపారు. ఆ జాబితాను డౌన్లోడ్ చేసుకుని అవసరమైన వివరాలను సేకరించి బీఎల్ఓలకు సమర్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావాలంటే గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించడం ఎంతో అవసరమని చంద్రయ్య అన్నారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, దాని ఖచ్చితత్వం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెన్నెల తహసీల్దార్ శ్రీనివాస్, బెల్లంపల్లి తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ అబ్దుల్ హై, యంఆర్ఐ ఇజాజ్ అలీ, రెవెన్యూ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాతవాహన అర్ధశాస్త్ర విభాగంలో పి. శ్రీనివాస్‌కి పరిశోదక పట్టా

కరీంనగర్ రూరల్ జూన్ 12 (మనం న్యూస్) : శాతవాహన విశ్వవిద్యాలయంలోని విశ్వవిద్యాలయ కళలు, సామాజికశాస్త్ర కళాశాల లోని అర్థ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీ ని పరిశోధక విద్యార్థి పి. శ్రీనివాస్ కి అందజేశారు. తన పరిశోధన గ్రంథం "సొసైయో ఎకనామిక్ కండిషన్స్ అఫ్ అగ్రికల్చరల్ లబోరర్స్ అఫ్ పెద్దపల్లి డిస్ట్రిక్ట్" పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ కార్మికుల సామాజిక – ఆర్థిక పరిస్థితులు "అనే అంశం తీసుకొని అర్థ శాస్త్ర బి ఓ ఎస్ ఆచార్య వరప్రసాద్ పర్యవేక్షణలో పరిశోదన చేసి బహిరంగ మౌఖిక పరీక్షలో నిరూపించించిన గ్రందానికి డాక్టరేట్ డిగ్రీకి (పరిశోధక పట్టా) అర్హత సాధించినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ డిగ్రీకి సహకరించిన అర్థ శాస్త్ర విభాగాధిపతి డా. కే. శ్రీవాణికి, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ కి రిజిస్ట్రార్ సతీష్ కుమార్ కి, అధ్యాపకులకు పరిశోధక విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేశారు.



## దమ్మన్నపేట గ్రామపంచాయతీ కీలక తీర్మానం.. ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యం

మేడిపల్లి జూన్ 12 (మనం న్యూస్): మేడిపల్లి మండలం, దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు లక్ష్యంగా దమ్మన్నపేట గ్రామపంచాయతీ పాలకవర్గం కీలక తీర్మానం చేసింది. గ్రామంలోని విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని గ్రామసభలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. అలాగే గ్రామంలో ప్రైవేట్ పాఠశాలల వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వబోమని కూడా తీర్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 28 మంది విద్యార్థుల్లో 17 మందికి ఐదువందలకు పైగా మార్కులు సాధించగా, నలుగురు విద్యార్థులు ఐదువందల యాభైకు పైగా మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై




గ్రామస్తులు ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా ఈ తీర్మానాన్ని స్వాగతిస్తూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడం, విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం లక్ష్యంగా దమ్మన్నపేట గ్రామపంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## బిజెపి ఆధ్వర్యంలో మనబడి మన బాధ్యత కార్యక్రమం

వేములవాడ,జూన్ 12 (మనం న్యూస్): వేములవాడ పట్టణంలోని తిప్పాపురం హైస్కూల్లో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మొదటగా టిఫిన్ బైటక్ ఏర్పాటు చేసుకొని స్కూలు పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ గారి 12 ఏళ్ల పాలన కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం తిప్పాపురం స్కూల్లో నిర్వహించడం జరిగింది అన్నారు. బండి సంజయ్ సారథ్యంలో గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి పిల్లలకు ఏకకాలంలో సైకిల్ పంపిణీ మరియు ఎగ్జామ్ ఫీజులు కూడా చెల్లించడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ మాట్లాడుతూ 8 వ వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాల శుభ్రపరిచే కార్యక్రమానికి శ్రీకరం చుట్టడం చాలా ఆనందంగా ఉంది అన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమం ఇన్చార్జి ఎర్రశీ మహేష్ మాట్లాడుతూ దేశంలో ఏ పార్లమెంట్ పరిధిలో జరగని అభివృద్ధి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో జరుపుతూ బీద ప్రజలకు ఎప్పటికీ ఏదో ఒక సాయం అందించే కేంద్రమంత్రి



బండి సంజయ్ సూచనల మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించడం అలాగే స్కూల్ పిల్లలకు కూడా సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్,యువ మోర్చా రాష్ట్ర నాయకులు రేగుల రాజ్ కుమార్,జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ కౌన్సిలర్ వంగల శ్రీనివాస్,నాయకులు పిన్నింటి హనుమాన్లు,రేగుల శ్రీకాంత్, మామిళ్ళ లక్ష్మీరాజ్యం,చిక్కుడు మల్లేశం,వాసశీ మల్లేశం,బిల్ల కృష్ణ,నామాల శేఖర్,వివేక్ రెడ్డి,నేరెళ్ల సాయి,అన్నం నరసయ్య,జగన్నాథం శ్రీను,కిరణ్ మొక్సిత్ మరియు పట్టణ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## విద్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి

బెల్లంపల్లి, జూన్ 12,(మనం న్యూస్) : బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, మండల విద్యాధికారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 13 లక్షల 50 వేల రూపాయల సమగ్ర శిక్ష అంచనా నిధులతో పాఠశాల అదనపు తరగతి గదులు నిర్మించడం జరిగిందని తెలిపారు. గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి



చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిపో నూతన మేనేజర్‌గా కవిత



గోదావరిఖని, జూన్ 12 (మనం న్యూస్): ఆర్టీసి గోదావరిఖని బస్ డిపో మేనేజర్ గా సిహెచ్ కవిత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన డిపో మేనేజర్ ఎం నాగభూషణం బదిలీపై వెళ్ళగా, ఆయన స్థానంలో ఆర్టీసి జగిత్యాల డిపోకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) విహెచ్ కవిత పదోన్నతిపై ఖని డిపో మేనేజర్ గా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా డిపో కార్యాలయంలో ఆర్టీసి డిపో అధికారులు, ఉద్యోగులు నూతన మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కండేయ సంఘం అధ్యక్షుడిగా కోటేశ్వర్ ఎన్నిక



కరీంనగర్ రూరల్ జూన్ 12(మనం న్యూస్).. కొత్తపల్లి పట్టణంలోని మార్కండేయ చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా మంచికట్ల కోటేశ్వర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వి.నిర్మల తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సంఘం ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా మంచికట్ల భారతి, కోశాధికారిగా మచ్చ రాములు, డైరెక్టర్లుగా గుండేటి వేణుగోపాల్, భోగ వీరేశం, తుమ్మ సుగుణ, బిల్ల మల్లేశం, వేముల శంకర్, పెంటి లక్ష్మీనారాయణను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థినీ



రామడుగు జూన్ 12 (మనం న్యూస్).... కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరం చదువుతున్న కదారి రశ్మిత ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది . రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం తో కళాశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్ విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమేష్ ,ఉపాధ్యాయ బృందం ,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ర్యాలీ




కరీంనగర్ జూన్ 12(మనం న్యూస్)..ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున మహిళా , శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, పోలీసు శాఖ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సమన్వయంతో కరీంనగర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయం నుండి గీత భవన్ చౌరస్తా వరకు కొనసాగిన ఈ ర్యాలీని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ,జిల్లా కార్మిక శాఖ అధికారి ప్రసాద్ లు ప్రారంభించారు. ర్యాలీ సందర్భంగా వివిధ దుకాణాలు, వాణిజ్య సంస్థలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులు పనిచేస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. బాల కార్మికులు లేని దుకాణాల యజమానులకు అవగాహన కల్పించి, “బాల కార్మికుల రహిత దుకాణం” స్టిక్కర్లను అంటించడం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎక్కడైనా బాల కార్మికులు కనిపించినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధి చంద్రప్రకాశ్ రెడ్డి, సీడీపీఓలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, బాలల పరిరక్షణ సిబ్బంది శాంత, తిరుపతి, సాదినేని రమేష్, కార్మిక శాఖ అధికారులు, పోలీసు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం



నెన్నెల, జూన్ 12 (మనం న్యూస్): నెన్నెల మండలంలోని నందులపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల (ఎంపీయూపీఎస్)లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు టాయిలెట్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ చంద్రయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా టాయిలెట్ సదుపాయాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్ హై, ఎంపీపీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ స్వామి, సర్పంచ్ కెమెరా వనిత శంకర్, ఉపసర్పంచ్ గజేంద్ర సింగ్, మండల వ్యవసాయ అధికారి సృజన, పంచాయతీ కార్యదర్శి సరిత,ఏఈఓ తిరుపతి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్, ట్రినీటి, ఎస్ఆర్, శ్రీచైతన్య కళాశాలపై చర్యలు తీసుకోవాలి



కరీంనగర్ జూన్ 12(మనం న్యూస్)..కరీంనగర్ జిల్లాలో ఆల్ఫోర్స్, ట్రినీటి,ఎస్ ఆర్, కోట, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిబంధనలు పాటించడం లేదని వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎ ఐ ఎస్ ఎస్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి డిఐఈఓ ఏవో సుధాకర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఆల్ ఫోర్స్, ట్రినిటీ,ఎస్ఆర్,కోట శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఇంటర్ బోర్డు నిబంధన పాటించకుండా కళాశాల నిర్వహణ చేస్తూ అడ్మిషన్ ఫీజుల పేరిట 5000 నుండి మొదలుకొని ఏసీ నానేసి క్యాంపస్లు అంటూ లక్షలాది రూపాయలు విద్యార్థుల నుండి ఫీజుల రూపేన వసూలు చేసి విద్యను అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజులే కాకుండా స్టడీమెటీరియల్, యూనిఫామ్,టీ షర్ట్స్ కూడా కళాశాల ఆవరణ అమ్ముతున్నారని కొన్ని కళాశాలలో తరగతులు ఒకచోట ఉంటే పరీక్ష ఫీజులు మరొక చోట కడుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పీఆర్వోలు అడ్మిషన్ చేయించిన సమయంలో ఒక ఫీజు వసూలు చేస్తూ మళ్ళీ జాయిన్ అయిన తర్వాత ఇంకో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయా కళాశాలలో అదనపు ఫీజుల పేరిట డిపాజిట్ చేయాలని నిబంధనలు పెడుతున్నారని అల్ఫోర్స్,ట్రినిటీ, ఎస్ ఆర్, కోట,శ్రీ చైతన్య జూనియర్ కళాశాలపై వెంటనే విచారణ జరిపించాలని ఆయా కళాశాలలో ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ లపై పెట్టించి ఇంటర్ బోర్డు నిబంధన విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తూ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆయా కళాశాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నునావత్ శ్రీనివాస్ నాయక్, నగర ఉపాధ్యక్షుడు సందీప్ రెడ్డి, సహాయ కార్యదర్శి బోయిని విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహించిన టిపిబిఓ ధర్మపురికి బదిలీ?

## అధికారులు బదిలీ వేటు వేశారా? లేక తనే బదిలీ చేయించుకుని వెళ్లా డా?

## సమాచార హక్కు చట్టంతో అక్రమ నిర్మాణానికి సహకరించిన విషయం బయట పడుతుందని బదిలీ చేయించుకున్నాడా?

మెట్ పల్లి జూన్ 12( మనం న్యూస్) పట్టణంలోని టౌన్ ప్లానిం గ్ విభాగంలో పనిచేస్తున్న. అక్రమ నిర్మాణాన్ని ప్రోత్స హించిన టిపిబిఓ రాజేష్ బదిలీపై ధర్మ పురికి వెళ్లి నట్లు విశ్వాసనీయ సమాచా రం మేరకు తెలిసింది. ఈయనపై అధికా రులు బదిలీ వేటు వేశారా? లేక ఆయనే బదిలీ చేయించుకుని వెళ్లాడా అన్న అ నుమానాలను పట్టణ ప్రజలు వ్యక్తం చే స్తున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో. ఒక టిపిఓ, ఒక టి పిఎస్, ముగ్గురు టీపీబీవోలు, ఇద్దరూ మున్సిపల్ (ఔట్సోర్సింగ్ ఉద్యోగులు) ప నిచేస్తూ ఉన్నారు. టీపీబీవోలు, సహాయ కులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ వర్క్ (నూ తన నిర్మాణానికి పర్మిషన్ పొందిన ఇం డ్లు ఎంతవరకు నిర్మాణాలు అయ్యా యో పరిశీలించడం) చేసి తర్వాత ఆఫీస్ వర్క్ చేయాలనే ప్రభుత్వ నియమాలు న్నాయి. పట్టణంలో 26 వార్డులు ఉండ గా ముగ్గు రు టీపీబీవో లకు ఒక్కొక్కరికి ఎనిమిది వార్డుల చొప్పున కేటాయించా రు. అంత వరకు బాగానే ఉంది కానీ పట్ట ణంలోని మూడవ వార్డు ఇందిరానగర్ కాలనీ టీపీబీవో రాజేష్ పరిధిలోకి వస్తుం ది. 2022 వ సంవత్సరంలో రెసిడెన్షి య ల్ పర్మి షన్ పొందిన ఓ ఇంటి నిర్మాణం 2024 సంవత్సరంలో పూర్తి చేయవలసి ఉండగా. నిర్మా ణం మొదలుకాకుంటే నిర్మాణ పర్మి షన్ ను రెన్యువల్ చేసుకో ని నిర్మాణం మొదలు పెట్టవలసి ఉండగా పర్మిషన్ సమయం ముగిసి 2025 వ సం వత్సరంలో నిర్మాణాన్ని సెట్ బ్యాక్ వద లకుండా మొదలుపెట్టిన ఇలాంటివేవీ ప ట్టించు కోకుండా రెసి డెన్షియల్ నిర్మాణం కాస్త, కమర్షియల్ నిర్మాణం చేస్తున్న ఆ నిర్మాణాన్ని ఆపకుండా, ఆనిర్మాణం పై చర్య లేవి చేపట్టకుండా ఉండడంతో (రూపాయలేమన్నా చేతులు మారాయా అన్న సందేహాన్ని పట్టణ ప్రజలు వెలిబు చ్చుతున్నారు). ఆ అక్రమనిర్మాణం సర్వే నెం బర్ 15 36 ఆక్రమించుకొని జరుగు తుందని పట్టణ ప్రజలు, మహిళా సం ఘాలు సంబంధిత అధికారులకు ఫిర్యా దు చేశారు.( గత సంవత్సర కాలంగా ఆ అక్రమ నిర్మాణం పై మనం దినపత్రికలో వార్తలు వచ్చాయి) అక్రమ నిర్మాణం, ప్రభుత్వ స్థలం ఆక్రమణ పై వచ్చిన ఫిర్యా దులతో స్పందించిన అసిస్టెంట్ కలెక్టర్ బి రాజా గౌడ్ సర్వే నెంబర్ 15 36 ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని నిర్మాణం చేసిన ట్ల యితే నిర్మాణదారులపై, సహకరించి న అధికారులపై క్రిమినల్ చర్యలు తీసు కోవాలని గత నెలలో మెట్ పల్లి ఎన్ఫో ర్స్మెంట్ టీం లీడర్ కు, తహసిల్దార్ కు, మున్సిపల్ కమిషనర్ కు లేఖలు పంపిం చారు. ఈనెల రెండవ తేదీన సర్వే నెంబ ర్ 15 36 ప్రభుత్వ భూమి, నిర్మాణం వ ద్ద జైంట్ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూ మి సర్వేనెంబర్ 15 36 ఆక్రమించుకొని నిర్మాణదారుడు (ఒక్క షట్టర్, ఇంకో ష ట్టర్ సగం) నిర్మించాడని రెవెన్యూ డివి జనల్ అధికారికి నివేదిక సమర్పించారు. దాంతో చర్యలు తప్పవని తెలిసిన ము న్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు బది లీలకు ప్రయత్నిస్తున్నారు. కాగా రెవె న్యూ, మున్సిపల్ అధికారులు ఆ క్రమ నిర్మాణం పర్మిషన్, ఆ.నిర్మాణం పై చేప ట్టిన చర్యలు తెలుపాలని మనం దినప త్రిక విలేఖరి పత్రికలో ప్రచురించేందుకు గత నెలలో సమాచారహక్కు చట్టం ద్వా రా కోరారు. సమాచారహక్కు చట్టానికి వివరాలు అందించవలసిన టిపిబిఓ తూతూ మంత్రంగా గతంలో ఆ నిర్మాణం పై పట్టణ వాసులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన కాపీలను. (ని ర్మాణానికి చెందిన పర్మిషన్ లు, చేపట్టిన చర్యలకు సంబంధించినవి ఇవ్వకుండా ) సమాచారహక్కు చట్టం అధికారికి అప్ప గించి మిగిలిన వాటిని త్వరలో ఇస్తానం టూ కాలయాపనచేస్తూ బదిలీపై వెళ్లడం తో. ఈ టీపీబిఓ పై అధికారులు బదిలీ వేటు వేశారా? లేక అక్రమ నిర్మాణానికి స హకరించినందుకు చర్యలు ఉంటాయని తనే బదిలీ చేయించుకొని వెళ్లా పోయా డా అన్న అనుమానాన్ని పట్టణ ప్రజలు వెలిబుచ తున్నారు. అలాగే ఇలాంటి అధికారులపై జిల్లా కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీ సుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నా రు.

# విరిగిపోయిన కరెంటు స్తంభం.. పట్టించుకోని అధికారులు



రాజన్న సిరిసిల్ల (మనం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ఆరో వార్డులో విరిగిపోయి, అత్యంత ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజలు, సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి నాయకులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. తీవ్ర ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభం వద్దే నిలబడి అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యం కార్ శ్రీనివాస్, కోశాధికారి చిప్ప దేవదాస్ మాట్లాడుతూ.. ఆరో వార్డులో ఒక కరెంటు పోల్ విరిగిపోయి, పూర్తిగా జీర్ణావస్థకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్తంభాన్ని మోరీ (డ్రైనేజీ) లో వేయడం వల్ల, అందులో నిరంతరం నీరు ప్రవహిస్తూ అది ఎప్పుడు కూలిపోతుందో తెలియని భయాందోళనల మధ్య స్థానికులు కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు. ”ఈ ప్రమాదకర విద్యుత్ స్తంభం గురించి స్థానిక విద్యుత్ శాఖ ఏఈ కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కనీస స్పందన లేదు. నిర్లక్ష్యం వీడి, ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించక ముందే ఉన్నతాధికారులు స్పందించాలి.’

## కూలిపోతే బాధ్యులెవరు?

**–బియ్యం కార్ శ్రీనివాస్, పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు**

స్తంభం కూలిపోయి ఎవరికైనా ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని నిరసనకారులు ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఎస్ఈ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అత్యవసరంగా ఇక్కడ కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పౌర సంక్షేమ సమితి నాయకులు గుండ్లపల్లి గౌతమ్, గుండాల కృష్ణ, హరి, మల్లేశం వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటో వర్క్‌షాప్ పోస్టర్ ఆవిష్కరణ



గోదావరిఖని, జూన్ 12 (మనం న్యూస్): గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిపిఐఎన్) హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి ఒక్కరోజు ఫ్రీ ఫోటో వర్క్ షాప్ పోస్టర్ ఆవిష్కరణ స్థానిక రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జూన్ 14 (ఆదివారం) ఎస్ఎస్ బ్యాంకెట్ హాల్ అడ్డగుంటపల్లి జరుగే వర్క్ షాప్ ను ప్రతి ఫోటోగ్రాఫర్ ఉపయోగించుకోవాలన్నారు. తద్వారా మెళకువలు, నైపుణ్యతను పెంచుకునేందుకు ఫోటో వర్క్ షాపులు దోహదపడతాయని, ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ ఈ వర్క్ షాప్ ను సందర్శించి ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కో–శాధికారులు రెడ్డి భాస్కర్, శనిగరపు మల్లేష్, బండారి ప్రసాద్, రామగిరి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీధర్ గౌడ్, గూడెల్లి శ్రీనివాస్, చిప్ప కుమారస్వామి, రెడ్డి శ్యాంప్రసాద్, గడమల్ల రఘు, ఏంబరి గంగాధర్, ఎరుకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



రాజన్న సిరిసిల్ల, జూన్ 12 (మనం ప్రతినిధి): ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ, సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు తెలిపారు. వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ సహాయ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా పిల్లి బాబురావు మాట్లాడుతూ, ట్రస్ట్ స్థాపన నాటి నుంచి విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. "భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, అవసరమైన వారికి సహాయం అందించేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉందని తెలిపారు ఈ కార్యక్రమానికి దాత ఇట్టే పూజ పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం అందించి ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు మద్దతు తెలిపినట్లు నిర్వాహకులు తెలిపారు. వారి సహకారంతో త్వరలోనే పెద్ద ఎత్తున నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ స్థాపకులు ఎద్దండి రాజు, సరళ, మల్యాపురం ప్రశాంత్, వాసాల హరిప్రసాద్, గోటే నవీన్ తదితరులు పాల్గొన్నారు

# చెట్ల దహనానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం



కోటపల్లి జూన్ 12 (మనం న్యూస్): రహదారులకు ఇరువైపులా ఉన్న చెట్లు అగ్నికి ఆహుతి కావడానికి వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీఏజీఎస్) జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం ఆరోపించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో, పంట కోత అనంతరం చేన్లలోని వరి కొయ్యలు, చెత్తను చెట్ల సమీపంలోనే కుప్పలుగా వేసి దహనం చేస్తున్నారని తెలిపారు. దీంతో కోటపల్లి, వేమనపల్లి మండలాల్లో వేలాది చెట్లు అగ్నికి ఆహుతయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అవగాహన కల్పించి రహదారుల వెంట ఉన్న చెట్లను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

# సర్‌పై అవగాహన కార్యక్రమం

గోదావరిఖని, జూన్ 12 (మనం న్యూస్): ఎన్‌టిపిసి పిటిఎస్ లోని కాకతీయ కల్యాణ మండపంలో సర్ కు సంబంధించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈఆర్ఓ, జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ పాల్గొని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏఈఆర్ఓ, బిఆర్ఓ సూపర్ వైజర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈనెల 25 నుంచి జరుగబోయే సర్ కు సంబంధించిన శిక్షణ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసీల్దార్ రవీందర్ రావు, పాలకుర్తి తహసీల్దార్ జె సునీత, మాస్టర్ ట్రైనర్ నాయబ్ తహసీల్దార్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఈత వనం దగ్ధం



రాయికల్, జూన్ 12(మనం న్యూస్) శుక్రవారం రోజున రాయికల్ పట్టణంలో దాదాపు 5 ఎకరాలలో ఉన్న ఈత వనం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది.రాయికల్ పట్టణ గౌడ సంఘానికి చెందిన ఇటిక్యాల రోడ్డు పక్కన గల ఈత వనానికి నిప్పు అంటుకొని సుమారు 800 చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చినప్పటికీ ఆలస్యం కావడంతో చెట్లు పూర్తిగా కాలిపోయి బారీ నష్టం వాటిల్లింది. నష్టపోయిన గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు

# స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



బెల్లంపల్లి, జూన్ 12,(మనం న్యూస్): స్వయం సహాయక సంఘ మహిళలకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ లు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, చైర్‌పర్సన్‌ను సన్మానించిన కార్మికులు

బెల్లంపల్లి, జూన్ 12,(మనం న్యూస్ : బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంట్రాక్ట్ కార్మికుల నెలసరి జీతం 12 వేల రూపాయలు ఉండగా, నెలసరి జీతాన్ని 15 వేలకు పెంచినందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్, వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణలను కాంట్రాక్ట్ కార్మికులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ గెల్లీ రాజలింగు, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, మాజీ కౌన్సిలర్ కటకం సతీష్, లేబర్ కాంట్రాక్టర్ కాసర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

